క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ముదినేపల్లి రూరల్: మండలంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ పేర్ని రవికుమార్ మంగళవారం తెలిపారు. పెదపాలపర్రు వద్ద జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి విద్యుత్ పనులు జరుగుతున్న దృష్ట్యా కోడూరు, పేరూరు, 11 కేవీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగుదారులు సహకరించాలని కోరారు.

గుడివాడ చానల్లో నీళ్లు లేక తేలిన వినాయక విగ్రహాలు



గుడివాడరూరల్: గుడివాడ చానల్లో నిమజ్జనం చేసిన వినాయకుని విగ్రహాలు నీళ్లు ఎక్కువగా లేకపోవడంతో పైకి తేలాయి. వినాయక చవితి వేడుకలు ముగిసిన నేపథ్యంలో పట్టణంలోని పామర్రురోడ్‌లో ఉన్న గుడివాడ చానల్(పెదకాల్వ)లో భక్తులు విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ నేపథ్యంలో ఆ విగ్రహాలు అక్కడ నుంచి చానల్ ద్వారా బంటుమిల్లిరోడ్‌లోని లాకుల వద్దకు వచ్చి ఆగాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చానల్‌కు నీరు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముగిసిన ధ్యాన శిక్షణ



గుడివాడ టౌన్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీ రమణ మహర్షి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక ధ్యాన శిక్షణ మంగళవారం ముగిసింది. ఆకివీడుకు చెందిన ధ్యాన రత్న సాంబశివరావు ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ధ్యానం మనిషిని ఆధ్యాత్మికంగానే కాకుండా ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. మానసిక ఒత్తిడే మనిషిని అనారోగ్యాలవైపు నడిపిస్తుందన్నారు. మనిషి సంతోషంగా ఆరోగ్యవంతంగా ఉండటానికి ధ్యానం ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో ధ్యానకేంద్ర నిర్వాహకురాలు రాజకుమారి, మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రసాదరావు, డాక్టర్ మలిరెడ్డి రవి, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, గుత్తా శివరామకృష్ణ, శ్రీ రమణ మహర్షి ధ్యాన కేంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుల గ్రామోత్సవాలు



పామర్రు: గణపతి నవరాత్రులలో భాగంగా పలు చోట్ల స్వామి వారి గ్రామోత్సవాలు, నిమజ్జనోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చాట్లవానిపురంలోని గణనాథుని భక్తులు గ్రామంలో ఊరేగించారు. అనంతరం స్థానిక కాలువలో నిమజ్జనం చేశారు

కూరగాయల పంపిణీ



మండవల్లి: మణుగునూరులోని వరద బాధితులకు కైకలూరు జాగృతి టీం, కిరణ్ కూరగాయల ప్యాకెట్‌లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ముంపు వల్ల దెబ్బతిన్న గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ యువజన విభాగ జిల్లా సెక్రెటరీ దేవదాసు ప్రేమ్‌బాబు పాల్గొన్నారు.

హైస్కూల్ ప్లస్‌కు సైన్స్ పరికరాల బహూకరణ

నిడుమోలు(మొవ్వ): మొవ్వ మండలం నిడుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్(+)కు ఆ గ్రామ మాజీ సర్పంచ్ డొక్కు సాంబశివరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.1.40 లక్షల విలువ గల భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగ పరికరాలను మంగళవారం అందజేశారు. సాంబశివరావు కుమార్తె జొన్నలగడ్డ సుమనస్, జొన్నలగడ్డ దుర్గా భవానీలు ప్రధాన ఉపాధ్యాయులు అన్నపూర్ణమ్మకు అందజేశారు. కార్యక్రమంలో డొక్కు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కొమరగిరి అంజిలి, ఎస్ఎంసీ చైర్మన్ ఎం.నాగరాజు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవలో భాగస్వాములు కావాలి

డీఎల్‌పీఓ సంపత్‌కుమారి



చోరగుడి ర్యాలీలో పాల్గొన్న అధికారులు



పామర్రులో విద్యార్థుల మానవహారం

పమిడిముక్కల: స్వచ్ఛతా హి సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని గుడివాడ డీఎల్‌పీఓ సంపత్‌కుమారి పిలుపునిచ్చారు. మండలంలోని చోరగుడి గ్రామంలో మంగళవారం సర్పంచ్ కందిమళ్ల పూర్ణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఎల్‌పీఓ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించాలన్నారు. చోరగుడి గ్రామం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవార్డులు అందుకోవడం సంతోషకరమన్నారు. సర్పంచ్ కందిమళ్ల పూర్ణకుమారి మాట్లాడుతూ గ్రామమంతా మొక్కలు నాటేందుకు దాత చెన్నకేశవుల నాగమల్లేశ్వరరావు రూ.50 వేల విలువైన 70 మొక్కలను అందజేశారన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విఠల్‌పాల్, ఈఓఆర్డీ వెంకటేశ్వరరావు, కార్యదర్శి రమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మోటూరి వెంకటసుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు, టీడీపీ నాయకుడు కందిమళ్ల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో స్వచ్ఛతా హీ సేవ–2024 కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు మానవహారం నిర్వహించి, స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ రామకృష్ణ, ఈఓపీఆర్డీ జయప్రకాష్‌బాబు, కార్యదర్శి అబ్దుల్ సలీమ్, హైస్కూల్ హెచ్ఎం ఇందిరారాణి పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛతా సేవా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. మండవల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మెండా ఝాన్సీ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ ఏఓ జూపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, కార్యదర్శి కొండలు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డీఏ నాయకులు మాట్లాడుతూ పల్లెలను స్వచ్ఛత వైపు నడిపించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

స్వచ్ఛ గుడివాడగా మారుద్దాం

గుడివాడ టౌన్: గుడివాడ పట్టణాన్ని స్వచ్ఛ గుడివాడగా రూపకల్పన తన ఆశయం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సమావేశం హాల్లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని పురస్కరించుకుని మున్సిపల్ ఉద్యోగులు, ఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు, ఆర్పీలతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యం, మెప్మా సీఎంఎం సుజాత, డీఈ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

20న మెగా జాబ్ మేళా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ, జిల్లా ఉపాధికల్పనా శాఖ, డీఆర్‌డీఏ–సీడాప్, ప్రభుత్వ ఐటిఐ కళాశాలల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి డి. విక్టర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ గౌరీమణి తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని కైకలూరు ఎంపీపీ అడవి కృష్ణ పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన కలిగించేందుకు మంగళవారం ర్యాలీ చేపట్టారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. శ్యామలాంబ దేవస్థానం కళావేదిక వద్ద విద్యార్థులు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ ఎస్ఎస్.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఈఓపీఆర్డీ రవి శంకర్‌రావు, ఎంఈఓ డి.రామారావు పాల్గొన్నారు.



అల్లూరు పాఠశాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో విద్యార్థులు, వైద్య సిబ్బంది



గుడివాడలో మున్సిపల్ ఉద్యోగులు, ఆర్పీలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే రాము



గుడ్లవల్లేరు ర్యాలీలో ఎంపీడీఓ కృష్ణవేణి

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య ప్రదంగా ఉంటాయని ఎంపీడీఓ డి.కృష్ణవేణి పేర్కొన్నారు. గుడ్లవల్లేరు గ్రామ సచివాలయం నుంచి ప్రధాన ఎంఎన్‌కే రహదారిపై స్వచ్ఛతా హి సేవ పేరిట మంగళవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి నరసింహారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గణనాథుని లడ్డూ రూ.63 వేలు



గుడివాడలో లడ్డూను దక్కించుకున్న భక్తులు

గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో పట్టణ వ్యాపారులు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ కృష్ణాజిల్లా ఎక్కల మణిదీప్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక పందిరిలో స్వామివారి ప్రసాదం లడ్డూ మంగళవారం వేలం వేశారు. లడ్డూ ప్రసాదాన్ని మండల శతామణిరావు కుటుంబ సభ్యులు రూ.63 వేలకు పాట ద్వారా కైవసం చేసుకున్నారు.

ప్రత్యేక పూజలు

గుడ్లవల్లేరు: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని హై 5 యూత్ గౌరవాధ్యక్షురాలు కొల్లిపర అనసూయ పార్థసారథి గుడ్లవల్లేరు గ్రామ సచివాలయ ఎదుట ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



ఆటపాకలోని వినాయక పందిరిలో వడ్డన చేస్తున్న డీఎన్నార్

కైకలూరు: ఆధ్యాత్మిక చింతనను ప్రజలు అలవర్చుకోవాలని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో 23వ వార్షిక వినాయక నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా జరిగిన అన్నసమారాధనలో మంగళవారం ఆయన భక్తులకు వడ్డన చేశారు. కార్యక్రమంలో నాయకులు పంజా రాంబాబు, సింగంశెట్టి రాము, తోట మహేష్, పంజా నాగు, సమయం ఆంజనేయులు, చొప్పాల రాము, కన్నా బాబు, వేల్పూరి రామకృష్ణ, సిద్ధాబత్తుల శ్రీరామమూర్తి, కశెట్టి పాము, క్రేజీ బాయ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణల యుగం ఇది



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మేనేజర్ మధు

గుడ్లవల్లేరు: ప్రస్తుత కాలంలో మనమంతా నూతన ఆవిష్కరణల యుగంలో ఉన్నామని హైదరాబాద్ మిరాకల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ మేనేజర్ వడ్లమాని మధు అన్నారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం అటల్ అకాడమీ సహకార ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం రెండు వారాల పాటు ఉంటుందన్నారు. నూతన ఆవిష్కరణల యుగంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాయంతో డేటా ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. తదనుగుణంగా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్‌లో డేటా సైన్స్, డేటా ఎనలిటిక్స్ ఆధారిత ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సంబంధిత రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించటం మంచి పరిణామం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రెండు వారాల్లో డేటా సైన్స్, డేటా ఎనలిటిక్స్ పరిచయం చేయనున్నట్లు తెలిపారు. తద్వారా వచ్చే అవకాశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. పారిశ్రామిక నిర్వహణలో నిరంతర అప్లికేషన్ అన్వేషణ, పారిశ్రామిక భద్రత, రక్షణ, పరిశోధనా వ్యాసాంగాలకు సంబంధించిన చర్చలు, తదనుగుణ మార్పులు–చేర్పులు చేయటం జరుగుతుందన్నారు. అవసరమైతే విద్య, పరిశ్రమల నిపుణులచే తగు సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. సైద్ధాంతిక పరంగా ఈ ప్రోగ్రామింగ్ ద్వారా నేర్చిన విషయ పరిజ్ఞాన నిరూపణ కొరకు ప్రాక్టికల్ సెషన్స్ పొందుపరచినట్లు ఈ కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ సిహెచ్.కవిత తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్, డైరెక్టర్లు డాక్టర్ ఎం.కామరాజు, డాక్టర్ జి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

కైకలూరు: ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కలిదిండిలో మెగా వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామంజనేయ చౌదరి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. విజయవాడ స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, బీజేపీ మండల అధ్యక్షుడు విజయ నరసింహారాజు, నాయకులు రవీంద్ర, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డు వేయాలి

మండవల్లి: మండలంలోని పెదఎడ్లగాడి వంతెన నుంచి పెనుమాకలంక వరకు తారురోడ్డు వేయాలని సామాజిక వేత్త ఎల్ఎస్ భాస్కరరావు, టి.అప్పారావు పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయం వద్ద మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. తీరం వెంబడి ఉన్న నందిగామలంక, శ్రీరామ్‌నగర్, ఇంగిలిపాకలంక ఉనికిలి వెళ్లే 14 కిలో మీటర్లు ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారిని తారురోడ్డుగా అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రధాన అర్చకుడు వీరభద్రశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. పలువురు దంపతులు తమ పిల్లలకు అన్నప్రాసన చేయించారు. సహాయ కమిషనర్ నేల సంధ్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విద్యుత్ లైట్ల పునరుద్ధరణ

మండవల్లి: పెరికెగూడెంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ లైట్లను పునరుద్ధరించారు. పాడైపోయిన బల్బులను తొలగించి కొత్త లైట్లు వేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

గుడ్లవల్లేరు: మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని గుడ్లవల్లేరు మండలంలో తురాయిపాలెం, కౌతవరంలో పీర్ల ఊరేగింపులను చేపట్టారు. ఆ పండగలో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లింలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పఠాన్ ఆదంబుడా, అబ్దుల్ సలాం, అహ్మద్ సలాం, పఠాన్ చాన్ బాషా, అహ్మద్ జానీ, ఎండీ రఫీ, రహీం ఖాన్, బషీర్ ఖాన్, ఆదం, సాహెబ్, అన్వర్, అల్లాబక్షు, రసూల్ ఖాన్, సిలార్, ఆలీమ్ పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

గుడ్లవల్లేరు: నులి పురుగుల నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడ్లవల్లేరు శ్రీ సాయి విద్యానికేతన్‌లో విద్యార్థులకు ఆ సంస్థ చైర్మన్ సింగంశెట్టి ఆదినారాయణ మంగళవారం నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు చేపట్టే ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు విజయవంతం చేయాలని కోరారు.

మొవ్వలో..

మొవ్వ: వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో పలు విద్యా సంస్థల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినాన్ని పురస్కరించుకుని అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. స్థానిక శ్రీ మండవ కనకయ్య జెడ్పీ ఉన్నత పాఠశాల్లో మండల వైద్యాధికారి డాక్టర్ వేదరాజ్, సర్పంచ్ తూము పూర్ణ చంద్రరావు, హెచ్ఎం వెంకటసత్య ప్రసాద్ మాత్రలను పంపిణీ చేశారు.

కైకలూరులో..

కైకలూరు: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని శీతనపల్లి పీహెచ్‌సీ డాక్టర్ కె.అన్నపూర్ణ తెలిపారు. మండలంలోని దొడ్డిపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. సర్పంచ్ బాలరామరాజు, ఎంఈఓ డి.రామారావు, హెచ్ఎం కె.విష్ణుమూర్తి, ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ ఖోఖో పోటీలకు గుడివాడ విద్యార్థులు



జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం టీఎంఈ రాణి

గుడివాడ టౌన్: జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు గుడివాడ ఎస్‌పీఎస్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం టీఎంఈ రాణి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ బాపట్ల జిల్లా జె పంగులూరులో జరిగిన అండర్–14 జూనియర్ జాతీయ ఖోఖో పోటీల ఎంపికలో తమ విద్యార్థులు ఎస్. భవాని శంకర్, ఎస్. శ్యాంకుమార్ ఎంపికయ్యారన్నారు. ఈ నెల 28 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జార్ఖండ్‌లోని రాంచి పట్టణంలో జరిగే జాతీయ స్థాయి ఖో–ఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున తమ క్రీడాకారులు ఆడతారని తెలిపారు. క్రీడాకారులను డీవైఈఓ పద్మరాణి, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు మడకా ప్రసాదు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

వావిలాల గోపాలకృష్ణయ్యకు ఘన నివాళి



వీరభద్రశాస్త్రిని సత్కరిస్తున్న నిర్వాహకులు

గుడివాడ టౌన్: నిస్వార్థానికి నిలువెత్తు ప్రతిరూపం వావిలాల గోపాలకృష్ణయ్య అని డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎంవీజే ఆంజనేయులు అన్నారు. స్థానిక వాసవీచౌక్‌లోని కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో సోమవారం అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు వావిలాల గోపాలకృష్ణయ్య జయంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖ సాహితీవేత్త ముదిగొండ నాగ వీరభద్రశాస్త్రిని వావిలాల పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌బీ ప్రసాదు, బొగ్గారపు తిరుపతయ్య, ఎ.గోపాలకృష్ణమూర్తి, దండమూడి సీతారామస్వామి, సీనియర్ జర్నలిస్ట్ బండారు రాధాకృష్ణ, రామారావు, మోహన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

గణిత విజ్ఞాన మేళాలో విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమణమూర్తి

అడ్డాడ(పామర్రు): విజయవాడ సత్యనారాయణపురంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించిన గణిత విజ్ఞాన మేళాలో అరవింద హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ ఎస్.రమణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని అడ్డాడ గ్రామంలోని అరవింద హైస్కూల్లో విజేతలను విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాథ్స్ ఎక్స్‌పరిమెంటల్ సీనియర్ విభాగంలో సీహెచ్ హాసిని ద్వితీయస్థానం సాధించిందన్నారు. సైన్సుకు సంబంధించి జూనియర్ విభాగంలో ఆర్. శివదేవ్ ద్వితీయ స్థానం సాధించారన్నారు. మాథ్స్‌కు సంబంధించి జూనియర్స్ విభాగంలో కె.మహోన్నత ద్వితీయ స్థానం సాధించిందని తెలిపారు.

రోటరీ యువజనోత్సవాలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న బాబూ శ్రీకర్

గుడివాడ టౌన్: రోటరీక్లబ్ గుడివాడ యువజనోత్సవాల కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక జీవీ పూర్ణచంద్రరావు రోటరీ భవన్‌లో రోటరీ కౌన్సిలర్ జి.బాబూ శ్రీకర్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న నైపుణ్యాలను వెలికి తియ్యడానికి ఈ యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 17 నుంచి 28వ తేదీ వరకు ఎలక్యూషన్, క్విజ్, పాటలు, క్లాసికల్ డ్యాన్స్, ఫ్యాన్సీ డ్రెస్, పెయింటింగ్స్, స్పెల్‌బీ, మ్యూజికల్ చైర్స్ వివిధ రకాల ఆటల పోటీలు ఈ ఉత్సవాల్లో ఉంటాయన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ టీఎన్ రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్‌బాబు, పూర్వ అధ్యక్షుడు రామకృష్ణ, డాక్టర్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



పామర్రులో విశ్వకర్మ జయంతి వేడుకలు




కైకలూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హారతులు ఇస్తున్న మహిళలు

పామర్రు: స్థానిక పుట్లమ్మ సత్రం ఆవరణలో మేనక స్టూడియో అధినేత నూతలపాటి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుని జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వెలుఓలు గ్రామస్తులు నంబూరి సుధీర్ నాగవెంకట శారద దంపతులతో విశ్వకర్మ పూజా కార్యక్రమాలను అర్చకులు చోడవరపు సురేష్‌కుమార్ నిర్వహించారు. నంబూరి నాగేశ్వరరావు హేమలత, నంబూరి నరేంద్ర ప్రసాద్ భవాని, నూతలపాటి వెంకటేశ్వరరావు, నూతలపాటి కుమార్, చెరుకూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: సృష్టిలో వివిధ వస్తువుల రూపకల్పనలో విశ్వకర్మ భగవానుని పాత్ర ఎంతో గొప్పదని పలువురు వక్తలు కొనియాడారు. కైకలూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ భగవానుని జయంతి మంగళవారం అట్టహాసంగా జరిగింది. మహిళలు నాట్య రూపంలో భగవానునికి హారతులు అందించారు. మహిళా కోలాట ప్రదర్శన ఎంతోగానో ఆకట్టుకుంది. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ చైర్మన్ వెంకట సత్యనారాయణ, సెక్రటరీ సింహాద్రి రాంబాబు, ట్రెజరర్ అనుపోజు నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



దత్తాశ్రమంలో చండీహోమం

కైకలూరు/మండవల్లి: పౌర్ణమి సందర్భంగా ఏలూరురోడ్ లోకుమూడి గరువు గ్రామంలోని దత్తాశ్రమంలో మంగళవారం చండీహోమం భక్తి శ్రద్ధలతో జరిగింది. అమ్మవారికి హోమంతో పాటు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ప్రముఖ న్యాయవాది, దత్తాశ్రమ నిర్వాహకులు గురజాడ ఉదయశంకర్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

గుడివాడ డివిజన్

99516 02865 (గుడివాడ)

99516 02985 (కైకలూరు)

90105 77706 (పామర్రు)

Office mail : sakshiads@gmail.com